తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
29 ఫిబ్రవరి 2024
సంపుటి : 01
సంచిక :272
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## 17ఎంపీ స్థానాలను గెలుచుకొని "నీ మగతనం నిరూపించుకో"



- సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయిన మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం.
- ఒక ముఖ్యమంత్రిని అనే సోయి మరచి మాట్లాడుతున్నాడు...
- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం...
- ఆరు గ్యారంటీలను అమలు చేయలేక ప్రతిపక్షలపైదాడి చేస్తున్నారు....

తరంగాలు/హన్మకొండ

మగాడివి అయితే ఒక్క ఎంపీ సిటు గెలువు అని ఒక ముఖ్య మంత్రి మాట్లాడటం సిగ్గుచేటు అని తెలంగాణలోని 17ఎంపీ స్థానాలను గెలుచుకొని నీ మగతనం ఏంటో నిరూపించుకోమని మాజీ ఉప ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం సీ ఎం రేవంత్ రెడ్డికి -మిగతా 2 లో

## మీరు నన్ను గెలికారు..

# ఇకపై తెలంగాణ అంతా తిరుగుతా

- మిమ్ముల్ని గ్రామాల్లోకి తిరగనీయకుండా చేస్తా
- హామీలను అడిగితే... తల్లిని అడ్డుపెట్టుకుని నిందలేస్తారా?
- రాముడి జన్మస్థలంపై నేను మాట్లాడితే రాజకీయం చేస్తారా?
- మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యలు ఆయన విజతకే వదిలేస్తా
- 80 రోజుల్లోనే ఎమర్జెన్సీ రోజులను గుర్తు చేస్తున్నారు
- వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేయకపోతే చుక్కలు చూపిస్తా
- కాంగ్రెస్ నేతలకు బండి సంజయ్ వార్నింగ్...



తరంగాలు- హన్మకొండ'

'ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లో 6 గ్యారంటీలను ఎందుకు అమలు చేయడం లేదని నేను ప్రశ్నిస్తుంటే నాపై కాంగ్రెస్ నేతలు కోడిగుడ్ల దాడి చేస్తున్నారు. రాముడి జన్మస్థలాన్ని ప్రశ్నించే వాళ్లను నేను నిలదీస్తే... తల్లిని అడ్డుపెట్టుకుని ఇక్కడున్న మంత్రి రాజకీయం చేయాలనుకుంటున్నారు. కోడిగుడ్లతో దాడి చేయిస్తున్నాడు. నేను ఆయన విజతకే వదిలేస్తున్నా"నని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. "మీరు నన్ను అనవసరంగా గెలికారు.. నేను కేసీఆర్ కే భయపడలే. చుక్కలు చూపించిన. నేను పేదల కోసమే బతుకుతున్నా... పోరాడుతున్నా. -మిగతా 2 లో

# అమ్మవార్ల దీవెనలు అందరికీ ఉంటాయి

- జాతర నిర్వహణ తో ఎంతో అనుభవం వచ్చింది.
- జాతర కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుమూలల తెలియజేసిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు.
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క



తరంగాలు/ములుగు జిల్లా ప్రతినిధి: బండారుపల్లి గిరిజన భవన్ లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , ఎస్పీ శబరిష్ తో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మీడియా ప్రతినిధుల కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జాతర కోసం ఈ ప్రాంత బిడ్డలుగా శ్రీ సమ్మక్క సారమ్మ వనదేవతల కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలియజేసిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలకు మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేశారు. జాతర నిర్వహణ , నిరంతరం బయట ప్రపంచానికి తెలియజేసిన పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు -మిగతా 2 లో

## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మీడియా అకాడమీ చైర్మన్



(2 లో)



## వైజాగ్ బీచ్‌లో వింత జీవి

తరంగాలు/విశాఖపట్నం,

విశాఖ సాగర తీరంలో సాగర్ నగర్ బీచ్‌లో ఎప్పుడూ పెద్దగా హడావుడి కనిపించదు. కానీ, మత్స్యకార సోదరులు వేటకు వెల్లి తిరిగి వచ్చినప్పుడు మాత్రం కొద్దిగా సందడిగా కనిపిస్తుంటుంది. అలాంటి చోట వింత పాము కళేబరం -మిగతా 2 లో


## ఆదివాసీలకు చదువే ఒక బలమైన ఆయుధం

- జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్నదొర (ఢిల్లీ బాబు)



తరంగాలు/రాజమండ్రి

:ఆదివాసీలకు చదువే ఒక బలమైన ఆయుధం అని జాతీయ ఆదివాసి సంరక్షణ సమితి అధ్యక్షులు కారం సీతారామన్నదొర (ఢిల్లీ బాబు) అన్నారు.తాజాగా అల్లు సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్, వి ఆర్ పురం మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన మన్యం బిడ్డ పండా -మిగతా 2 లో



## 12వ గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

తరంగాలు/తిరుపతి :

అవయవదానం వల్ల మరొకరి జీవితం ప్రసాదించవచ్చని నిరూపించారు తిరుపతి లోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యులు. ఈ సందర్భంగా వైద్యులు 12వ గుండె మార్పిడి శస్త్ర చికిత్సను ఆసుపత్రిలో విజయవంతం చేయడంతో టీటీడీ ఈవో ధర్మారెడ్డి వైద్యులకు అభినందనలు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా రాజోలుకు చెందిన కె.ధర్మారావు(28) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా -మిగతా 2 లో

## కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

- కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారు
- టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభారాణి



తరంగాలు-/హైదరాబాద్ :

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను వెనక్కు తీసుకొని, బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండ్రు శోభా రాణి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు ఇచ్చిన తీర్పుతో కేటీఆర్ చిన్న మెదడు చితికిపోయి మాట్లాడుతున్నారని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్ నేతలందరూ ఆసుపత్రిలో చూపించుకోవాలని దుయ్యబట్టారు. -మిగతా 2 లో

# ఆదివాసీలకు చదువే ఒక బలమైన ఆయుధం

(మొదటి తరువాయి)

తేజశ్రీ గుంటూరు మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తిచేసుకుని డాక్టర్ పట్టా పొందింది.కొంతమంది ఆ కలను సులువుగానే నెరవేర్చుకుంటే, మరి కొందరు ఆ కలను నెరవేర్చుకునే విషయంలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అయితే తేజశ్రీ తండ్రి పండా రామకృష్ణ చింతూరు తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం చేస్తూ రేయింబవళ్లు కష్టపడి చదివించాడు.కనీస సౌకర్యాలు లేకపోయినా కష్టపడి మంచి ర్యాంకులు సాధిస్తున్న వాళ్ల సంఖ్య ఇప్పుడిప్పుడే ఆదివాసీలలో కూడా కనపడుతుందని డాక్టర్ తేజశ్రీ నిరూపించారని ఆదివాసి సంరక్షణ సమితి కన్వీనర్ కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) అభినందనలు తెలియజేస్తూ కొనియాడారు.ఈ సందర్భంగా సీతారామన్న దొర మాట్లాడుతూ కష్టాలు ఉన్నాయని బాధ పడుతూ కుంగిపోతే చదువుకోవడం సాధ్యం కాదని,ఇష్టపడి చదివితే మాత్రమే కెరీర్ పరంగా లక్ష్యాలను సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఆదివాసి బిడ్డ పట్టుదలతో ఉన్నత చదువులు చదవాలని, మన్యం కు మరింత సేవలు అందించాలని కోరారు.

# కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

(మొదటి తరువాయి)

లంకె బిందెల్లాంటి రాష్ట్రాన్ని దివాళా తీసేలా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పేరుతో రాష్ట్ర ఖజానాని హరీష్ రావు ఖాళీ చేశారని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజలకి విముక్తి లభించిందని పేర్కొన్నారు. ఆస్తుల చిట్టాని కేసీఆర్ కుటుంబం బయటపెట్టాలని కోరారు. కేటీఆర్ క్షమాపణ చెప్పకపోతే క్రిమినల్ కేసు పెడతామని ఆమె హెచ్చరించారు. ఇదిలావుండగా సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కేటీఆర్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీఎం అభ్యర్థిగా రేవంత్ రెడ్డిని ముందే ప్రకటించి ఉంటే, కాంగ్రెస్ పార్టీకి కనీసం 30 సీట్లు కూడా వచ్చేవి కావని కుండబద్దలు కొట్టారు. అసలు రేవంత్ రెడ్డి ఒక ముఖ్యమంత్రిలా మాట్లాడడం లేదని, అతని పాత బుద్ధులన్నీ మెల్లగా బయటకు వస్తున్నాయని విమర్శించారు. తాము అధికారంలోకి వస్తామని స్వయంగా కాంగ్రెస్ వాళ్లే ఊహించలేకపోయారని ఎద్దేవా చేశారు. రైతు రుణమాఫీపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డిలో రోషం పొడుచుకుని వస్తోందన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఇటుకలతో కొడితే, తాము రాళ్లతో కొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. ఎన్నికల ముందు అడ్డగోలు హామీలిచ్చిన కాంగ్రెస్ నాయకులకు ఇప్పుడేం చేయాలో అర్థం కావడం లేదన్నారు.

# 12వ గుండె మార్పిడి శస్త్ర చికిత్స విజయవంతం

(మొదటి తరువాయి)

గాయపడడంతో అక్కడి జెమ్స్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఆ యువకుడికి బ్రెయిన్ డెడ్ గా వైద్యులు గుర్తించారు. సదరు యువకుడి అవయవాలను దానం చేసేందుకు తల్లిదండ్రులు అంగీకరించడంతో ఇతర ఆసుపత్రులకు సమాచారం అందించారు. వైజాగ్‌కు చెందిన 42 ఏళ్ల వ్యక్తి డైలేటెట్ కార్డియోమయోపతి వ్యాధితో గుండె పోటుకు గురయ్యే స్థితిలో తిరుపతిలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో చికిత్స పొందుతున్నాడు. అవయవదానం సమాచారం అందుకున్న శ్రీ పద్మావతి హృదయాలయం డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి వెంటనే ఉన్నతాధికారులను సంప్రదించి గుండె మార్పిడికి ఏర్పాట్లు చేశారు. ఫిబ్రవరి 26న సాయంత్రం 6 గంటలకు వైద్యబృందం గుండెను సేకరించి ప్రత్యేక ఏర్పాట్లతో శ్రీకాకుళం రాజోలు నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా రోడ్డు మార్గంలో వైజాగ్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి రాత్రి 8 గంటలకు ప్రత్యేక విమానంలో బయల్దేరి రాత్రి 10.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్నారు. విమానశ్రయం నుంచి రాత్రి 10.05 గంటలకు బయల్దేరి రాత్రి 10.25 గంటలకు శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రికి తరలించి ఈనెల 27న తెల్లవారుజామున 4 గంటలకు గుండె మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.

# వైజాగ్ బీచ్‌లో వింత జీవి

(మొదటి తరువాయి)

**కనిపించింది. సముద్రంలో అరుదుగా కనిపించే ఈ పామును నలపాముగా పిలుస్తారట.** ఈ కళేబరం విషయం తెలిసి అక్కడకు చేరుకున్న మత్స్యశాఖ అధికారులు దీనిని నల పాము అంటారని తెలిపారు. మత్స్యకారుల వలకు చిక్కిన ఈ నల పామును తిరిగి సముద్రంలో విడిచిపెట్టే క్రమంలో ఇది చనిపోయి ఉండొచ్చని మత్స్య శాఖ అధికారులు వివరించారు. అదే సమయంలో వలలో చిక్కుకోవడంతో భయాందోళనలకు గురై కూడా ఈ పాములు చనిపోతాయని మత్స్య శాఖ అధికారులు వివరించారు. ఈ భారీ పాము కళేబరం విషయం తెలిసి దానిని చూసేందుకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. గుడ్లవాని పాలెం అమ్మవార్ల ఆలయాల తీరానికి దగ్గర్లో ఉన్న ఈ కళేబరం ఫొటోలు తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విశాఖ తీరంలో ఇలాంటి వింతలు

# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మీడియా అకాడమీ చైర్మన్...

తరంగాలు/హైదరాబాద్:



తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియామకమైన సందర్భంగా బుధవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మీడియా అకాడమీ చైర్మన్ , ప్రజాపక్షం ఎడిటర్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మీరు నన్ను గెలికారు ఇకపై తెలంగాణ అంతా తిరుగుతా

(మొదటి తరువాయి)



మీ కోడిగుడ్లకు, రాళ్లకు అసలే భయపడను. ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే తిరుగుతున్నా. ఇకపై తెలంగాణ అంతటా తిరుగుతా. వంద రోజుల్లో మీరు హామీలను అమలు చేయకపోతే మీకు చుక్కలు చూపిస్తా. గ్రామాల్లో తిరగనీయను. రాష్ట్ర ప్రజలే కోడిగుడ్లు, రాళ్లు పట్టుకుని మీపైన వేసేందుకు సిద్ధమైతున్నరు" అంటూ ఫైర్ అయ్యారు. ప్రజాహిత యాత్రలో భాగంగా బండి సంజయ్ బుధవారం హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లోని గ్రామాల్లో పాదయాత్ర చేశారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బండి సంజయ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సాయంత్రం ఎల్కతుర్తి చౌరస్తాలో బండి సంజయ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.తెలంగాణ ప్రజల కోసం కొట్లాడింది మేం. ఇండ్ల కోసం, రేషన్ కార్డుల కోసం, రైతుల కోసం, ఉద్యోగాల కోసం, మహిళల కోసం పోరాడి జైలుకు పోయింది మేం. వందకు పైగా కేసులు మాపై పెట్టినా భయపలేదు. లాఠీదెబ్బలు తిన్నం. కానీ కాంగ్రెస్ మీకోసం ఏనాడూ పోరాడలేదు. అయినా ఆ పార్టీకి ఓటేస్తే వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తానన్నారు.. చేశారా? రూ.2 లక్షల రుణమాఫీ ఎందుకు చేయలేదు? రూ.4 వేల పెన్షన్ ఎందుకు ఇయ్యలేదు? మహిళలకు నెలనెలా రూ.2500 లు ఎందుకు ఇయ్యడం లేదు? అట్లాగే రాముడు అయోధ్యలో పుట్టరనడానికి ఆధారాలేందని అడుగుతున్న వాళ్ల గురించి తెలంగాణ అంతటా మాట్లాడుతుంటే ఎక్కడా వివాదం కాలేదు.. కానీ ఇక్కడున్న మంత్రి మాత్రం దీనిని రాజకీయం చేస్తున్నడు. నేను ఎవరి తల్లిని కూడా తిట్టలే. అయినా ఆయన మాత్రం తల్లిని అడ్డుపెట్టుకుని రాజకీయం చేసి లబ్ది పొందాలని చూస్తున్నడు.. ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నడు.పీవీ స్వగ్రామం వెళితే నామీద కోడిగుడ్లతో దాడి చేశారు. పీవీకి భారతరత్న ప్రకటిస్తే ఓర్వలేకపోయారు. ఆయన చనిపోతే కూడా శవాన్ని కాలనీయకుండా చేశారు. అడుగడుగునా అవమానించారు. నేను వాళ్ల ఇంటికి వెళితే కోడిగుడ్లతో దాడి చేసి భయపెట్టాలనుకున్నరు. నేను భయపడను. వంద రోజుల్లో మీరిచ్చిన హామీలను అమలు చేయకపోతే ప్రజలే కోడిగుడ్లు, రాళ్లు పట్టుకుని మిమ్ముల్ని వెంటపడి కొడతారు... మీరు అనవసరంగా గెలికారు.. కేసీఆర్ లాంటోడికే చుక్కలు చూపించిన. మీకు భయపడతనా? నేను తప్పు చేయను. పేదల కోసమే బతుకుతా. వాళ్ల కోసమే పనిచేస్తా... ఇప్పటి వరకు కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోనే తిరుగుతున్న. ఇకపై రాష్ట్రమంతా తిరుగుతా.. వీళ్ల సంగతి చెబుతా... ఎన్నికల కోడ్ రాకముందే మీరు 6 గ్యారంటీలను అమలు చేయాలి. లేనిపక్షంలో వంద రోజుల తరువాత మీకు చుక్కలు చూపిస్తా.. మిమ్ముల్ని గ్రామాల్లో కూడా తిరగనీయం. నిన్న, ఇయాళ నన్ను అడ్డుకోవాలనుకున్న పెద్ద మనిషిని కూడా గ్రామాల్లో ఎట్ల తిరుగుతడో చూస్తం. అడుగడుగునా నిలదీస్తం.

నేను ప్రజాహిత యాత్రలో అడుగడుగునా తిరుగుతూ ఏ గ్రామానికి, ఏ మండలానికి, ఏ నియోజకవర్గానికి కేంద్రం ఎన్ని నిధులిచ్చిందో వివరాలతో సహా చెబుతున్నా... అయినా ఆ పెద్ద మనిషి కరీంనగర్ కు నువ్వు చేసిన అభివృద్ధి ఏముందని ప్రశ్నిస్తున్నడు.. నన్ను ఎంపీగా గెలిపించాక నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.12 వేల కోట్లకుపైగా నిధులు తీసుకొచ్చిన. ఆయన ఎంపీగా పనిచేసినప్పుడు ఎన్ని నిధులు తీసుకొచ్చారో దమ్ముంటే చెప్పాలి... ప్రజలారా... ఈసారి ఆయన మీ దగ్గరకొస్తే... బండి సంజయ్ చేసిన అభివృద్ధి ఏమిటో అన్నీ చెప్పారు.. మీరేం చేశారో చెప్పాలని నిలదీయండి.నేను బీసీనే, ఆయన (పొన్నం) బీసీనే. నేను, ఆయన పార్లమెంట్ ఓబీసీ స్టాండింగ్ కమిటీ సభ్యులుగా పనిచేసినం. నేను పనిచేసినప్పుడు ఓబీసీ జాతీయ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించినం. మోదీ కేబినెట్ లో 27 మంది ఓబీసీలకు స్థానం కల్పించినం. ఓబీసీ సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించేందుకు క్రుషి చేసిన. మరి ఆయన ఏం చేశాడు?యూపీఏ కేబినెట్ లో ఎంత మంది బీసీలకు చోటు కల్పించారు. మేం అగ్రవర్ణాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కొట్లాడి సాధించినం. దమ్ముంటే ఆయన ఏం చేశారో చెప్పమనండి. కేటీఆర్, మంత్రి పొన్నం ఇద్దరూ ఒక్కటే. వాస్తవాలు నేను మాట్లాడుతుంటే కుంటి సాకులు చెబుతూ నాపై దాడులు చేయిస్తారా? నా యాత్రను అడ్డుకోవాలని చూస్తారా? మీ బెదిరింపులకు భయపడను. యాత్రను కొనసాగిస్తా. వాస్తవాలను వివరిస్తా. వంద రోజుల తరువాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదో నిలదీస్తాం... ఇంతకుముందు తెలంగాణ ప్రజల కోసం కేసీఆర్ ను ఎదురించి కొట్లాడినం. ఇప్పుడు కూడా మీ కోసం కాంగ్రెస్ ను ఎదురించి కొట్లాడతాం. ఆనాడు కేసీఆర్ పాలన రజాకార్లను తలపిస్తే... కాంగ్రెస్ పార్టీ 80 రోజుల్లోనే ఎమర్జెన్సీ పాలనను గుర్తు చేస్తున్నరు. అయినా భయపడం ఎదురించి కొట్లాడతామని బండి సంజయ్ అన్నారు.

# అమ్మవార్ల దీవెనలు అందరికీ ఉంటాయి

(మొదటి తరువాయి)





అమ్మవాళ్ళ దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. మొదటిసారిగా జాతర నిర్ణయాధికారంతో నిర్వహించడం జరిగిందని దీని ద్వారా ఎంతో అనుభవం వచ్చిందని అన్నారు. జాతరలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయడం జరిగిందని ప్రతి ఒక్కరి అనుభవాల అనుసారం పుస్తక రూపంలో పొందుపరిచి లోపాలను పునరావృతం కాకుండా చూస్తామని అన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే మొట్టమొదటిసారిగా యుద్ధ ప్రాతిపాదికన పనులు ప్రారంభించడం జరిగిందని, ఊహించిన దానికంటే భక్తుల సంఖ్య పెరిగిందని అయినప్పటికీ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు ఇబ్బందులు కలగకుండా జాతర నిర్వహించిన అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముఖ్యంగా మీడియా ప్రతినిధులు జాతర విషయంలో ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వహించాలో జాతరలో జరిగిన లోపాలను అనుభవాలను సూచనలను సలహాలను అందించాలని అందరి సూచనల సలహాల ప్రకారం మేడారం జాతరను మరింత అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తామని అన్నారు. జాతర నిర్వహణ త్రిసభ్య కమిటీ ( మంత్రి,కలెక్టర్,ఎస్పీ) మాదిరిగా నిర్వహించడం జరిగిందని అన్నారు. జాతర ముగిసిన అనంతరం వనదేవతలను వన ప్రవేశం చేసే సమయంలో చిరుజల్లులతో అమ్మవారి దీవెనలకు సంకేతంగా రావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసిందని అమ్మవార్ల దీవెనలు అందరికీ ఉంటాయని అన్నారు. ములుగు కేంద్రంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి గిరిజన యూనివర్సిటీ తరగతులు జాకారం యూత్ ట్రైనింగ్ సెంటర్లు ప్రారంభించడం జరుగుతుందని గోదావరి నది జనాలు రామప్ప సరస్సు నుంచి లక్నవరం సరస్సులోకి మళ్లించే పనులు ప్రారంభం అవుతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతర ముందు నుంచి జాతర ముగిసే వరకు మేడారం ప్రాంతం భక్తులతో కళకళలాడిందని అధికారుల అంచనాలకు మించి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చారంటే జాతర గూర్చి మీడియా విస్తృత ప్రచారం ద్వారానే సాధ్యం అయిందని , కవరేజ్ విషయంలో మీడియా ప్రతినిధులకు అసౌకర్యం కలకూడదని ప్రత్యేకంగా మీడియా పాయింట్ ను సైతం నిర్మించామని అన్నారు. జాతర విజయవంతంలో కీలకపాత్ర పోషించిన మీడియా ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జాతర విజయవంతం అవడంలో మీడియా అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. జాతర నిర్వహణలో నిరంతరం మంత్రి సహకారం అందించడం జరిగిందని వారు పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం పోలీస్ అధికారులు అర్థవంతంగా విధులు నిర్వర్తించడం జరిగిందని అన్నారు. గత జాతరతో పోలిస్తే ఈ జాతరను ఎలాంటి రోడ్ ప్రమాదాలు జరగకుండా చూసుకుందామని మూల మలుపులు యూ టర్న్ వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం అదనపు ఎస్పీ సిరి శెట్టి సంకీర్త్ , దేవాదాయ శాఖ అధికారి రాజేందర్, పౌర సంబంధాల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణ్, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎండి రఫీక్ డి.ఎస్.పి రవీందర్, తాహాసిల్దార్ విజయభాస్కర్, రవీందర్, జిల్లా మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 17ఎంపీ స్థానాలను గెలుచుకొని

# 'నీ మగతనం నిరూపించుకో

(మొదటి తరువాయి)

సవాల్ విసిరారు. బుధవారం హన్మకొండలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మల్కాజిగిరి ఎంపీ గా ఉన్న నువ్వు 7అసెంబ్లీ నియోజకవర్గాలలో ఒక్క సిటు కూడా ఎందుకు గెలిపించుకోలేదు అని ప్రశ్నించారు..?రాజకీయాలలో మగతనం గురించి మాట్లాడుతున్నావు అంటే మీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీని, ప్రియాంక గాంధీని అవమానించినట్లే కదా అని ప్రశ్నించారు...?ఇదేనా నువ్వు నేర్చుకున్న సభ్యతా సంస్కారం అని అన్నారు.రేవంత్ రెడ్డి సీఎం కుర్చీ ఈనాం కింద రాలేదు, వారసత్వంగా రాలేదు అంటున్నాడు.కచ్చితంగా సీఎం కుర్చీ నీకు ఇనాం కిందనే వచ్చిందని, కుటుంబ రాజకీయాలను ప్రోత్సాహించింది కాంగ్రెస్ పార్టీ కాదా....?కాంగ్రెస్ పార్టీ కుటుంబ రాజకీయాలపై మాట్లాడుతుంటే ప్రజలు



నవ్వుకుంటున్నారు. ఇప్పటి కూడా ఇందిరా గాంధీ పేరు చెప్పంది మీకు పూట గడవదు. కాంగ్రెస్ పేరుకే జాతీయ పార్టీ.... నిజానికి ప్రాంతీయ పార్టీ అని ,రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి ముఖ్యమంత్రి గా కాకుండా తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి గా వ్యవహారించాలని హితవు పలికారు.గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు.కాళేశ్వరం అంటే ఒక్క మెడిగడ్డ మాత్రమే కాదు.కాంగ్రెస్ పార్టీ కేవలం రాజకీయ లబ్ది కోసమే కాళేశ్వరాన్ని వాడుకుంటుందని దుయ్యబట్టారు.కాళేశ్వరం పై నిపుణుల కమిటీతో విచారణ జరిపి బాద్యులపై చట్టారీత్య చర్యలు తీసుకోవాలన్నారు.మెడిగడ్డను రిపేర్ చేయకుండా మొత్తం కొట్టుకుపోవాలనే దుర్మార్గపు ఆలోచనలో ఉన్నారని,వెంటనే మరమ్మతులు చేపట్టి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు, నీచ రాజకీయాలు మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రి మంత్రి బాషను సవరించుకొని జాగ్రత్తగా మాట్లాడటం నేర్చుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ఎంపీ పసునూరి దయాకర్, వరంగల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ,మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.,బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### నేను నా మిర్యాలగూడ నినాదాలతో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు





**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి** పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్ మరియు డౌహిల్ హై స్కూలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫేర్ కార్యక్రమంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి -బిఎల్ఆర్ నేను నా మిర్యాలగూడలి నినాదాలతో ఘన స్వాగతం పలికిన విద్యార్థులు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియబరుస్తు , వారి లోని ప్రతిభని గుర్తించే విధంగా ఇలాంటి సైన్స్ ఫేర్ కార్యక్రమాలు ఏర్పాటు చేసిన స్కూల్స్ యాజమాన్యాలను అభినందించారు ... అలాగే నేను నా మిర్యాలగూడ నినాదాలతో ఘన స్వాగతం పలికిన విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.. ప్రతిఒక్కరం నాది మిర్యాలగూడ అని గర్వంగా చెప్పుకునే విధంగా మనం అందరం కలసి అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి**

పట్టణం లో యస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ లో చీదళ్ళ సంతోష్ స్వప్న వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, కౌన్సిలర్లు టి ఎన్ బి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కుట్టు మిషన్ వృత్తి దారులను ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలి

**-మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలి**
**-మండల మేరు సంఘం అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్**
**-మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు**



**తరంగాలు / పాలకుర్తి**

కుట్టు మిషన్ వృత్తి దారులను ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలని మేరు సంఘం పాలకుర్తి మండల అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టు మిషన్ సృష్టి కర్త విలియమ్ ఎలియాస్ హెూ జన్మదినం ఫిబ్రవరి 28 తేదీ ని పురస్కరించుకుని టైలర్స్ డే వేడుకలను మేరు సంఘం భవనంలో ఏర్పాటు చేయగా కీర్తి రాజ్ కమల్ మేరు కుల దైవం శ్రీ శ్రీ శ్రీ జఠగిరి శంకర దాసమయ్య, విలియమ్ ఎలియాస్ హెూ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో కుట్టు మిషన్ వృత్తి పై ఆధారపడిన మేరు కులస్తుల జీవనం రెక్కాడితే డొక్కాడని విధంగా అగమ్యగోచరంగా మారిందని, రెడిమేడ్ దుస్తుల పరిశ్రమలతో బతుకు కుదేలై చాలీ చాలని పనులతో కొట్టుమిట్టాడుతున్న మేరు కులస్తులకు ప్రభుత్వం కమీషన్ ను ఏర్పాటు చేయాలని, తిరిగి చెల్లించని ఋణాలను, వడ్డీ లేని ఋణాలను, అందించాలని, ప్రతి కుంటుంబానికి ఆటో మెటిక్ జుకీ మిషన్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి సోమ సత్యం, మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, మండల ఉపాధ్యక్షులు సోమ సోమరాములు, పొడి శెట్టి ప్రభాకర్, సోమనర్సయ్య, గూడూరు నరేష్, వీరాస్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిరిపురంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :** తిరుమలాయపాలెం మండలం మాదిరిపురంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యే గా ఎన్నికైనా.ఈ స్థాయిలో ఉండటానికి కారణం ప్రజలు పెట్టిన భిక్ష.పదవులు,అధికారం శాశ్వతంకాదు,రాజకీయాల్లోకి వచ్చిన 11 నెలల లొనే ఎంపీ అయ్యా.పదవున్నా లేకపోయినా ప్రజలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు.హాస్టల్ మాత్రమే ఉండి క్లాస్ రూమ్ లు లేకపోవడంతో 5 కోట్ల తో పాఠశాలలు నిర్మిస్తాం.గడిచిన 80 రోజుల్లో ప్రభుత్వం ఏం చేస్తుందో మీరు చూస్తున్నారు. ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు పథకం,రాజీవ్ ఆరోగ్యశ్రీ లో 10 లక్షల పథకం అమలు చేసాం. మరో రెండు కార్యక్రమలు అమలు చేస్తున్నాం.ఇందిరమ్మ రాజ్యం లో మాట ఇస్తే ఎంత కష్టం అయినా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుంది.ప్రజాపాలన లో ఇచ్చిన దరఖాస్తు లో తప్పులు ఉంటే మళ్లీ అప్లై చేసుకోవచ్చు.500లకే గ్యాస్ ఇస్తున్నాం,అర్హులైన వారందరికీ ఇస్తాం.ధరణి పేరుతో గత ప్రభుత్వం లో వేలాది ఎకరాల కబ్జా చేశారు.గత ప్రభుత్వం లో ధరణి లో ఇచ్చిన అప్లికేషన్ లు వెనక్కి పంపించారు.ధరణి లో వచ్చిన రెండు లక్షల నలబై ఐదు వేల అప్లికేషన్ లను పరిష్కరిస్తాం.తెల్ల రేషన్ కార్డులను త్వరలోనే ఇస్తాం.డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇస్తాం అని చెప్పి వంద ల్లో మాత్రమే కేసీఆర్ ఇచ్చాడు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళు,మహిళలకు 2500 త్వరలోనే ఇస్తాం.మొన్నటి వరకు అధికారం లో ఉన్నవారు 7 లక్షల కోట్ల అప్పులు చేసారు.గత పాలకులు ప్రాజెక్టు లను చిత్త శుద్ధి తో కట్టామని చెపుతున్నారు తప్ప చేసిన తప్పులు ఒప్పుకోవడం లేదు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం.గత ప్రభుత్వం లో ప్రజలకు జరిగిన నష్టాన్ని సరిదిద్దే పనిలో ఉన్నా,మీకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాననీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహణ...**



**తరంగాలు /మిర్యాలగూడ ప్రతినిధి:**
కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు లోపల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు 500 రూపాలకే గ్యాస్ సిలిండర్ మరియు గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ప్రారంభించిన సందర్భంగా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విచ్చేసినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన రెండున్నర నెలల్లోనే 4 పథకాలను అమలు చేసింది.. అని కచ్చితంగా ఇచ్చిన హామీ ప్రకారం రానున్న రోజుల్లో అరు గ్యారెంటీలను అమలు చేస్తుంది అని అన్నారు. తెలంగాణలో 10 ఏళ్ల తర్వాత ఇప్పుడే ప్రజా పాలన ప్రారంభమైంది ప్రజల ప్రభుత్వం పరిపాలన చేస్తుంది అని అన్నారు.ప్రజల బాగోగుల కోసమే నిరంతరం పరితపించే నాయకుడు మనకు ముఖ్యమంత్రిగా రావడం మన తెలంగాణ ప్రజల అదృష్టం అని గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని కలవాలంటే మంత్రులకే వీలుపడేది కాదని ఆయన ఫామ్ హౌస్ లోనే ఉండి పరిపాలన సాగించే వారిని కానీ ఇప్పుడు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా పాలన సాగిస్తున్నటువంటి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో వారు మేనిఫెస్టోలో పెట్టినటువంటి పథకాలను కాకుండా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే ఎన్నో స్కీములకు వారు రూపకల్పన చేస్తారని వారు పేద ప్రజల కోసం ప్రజల నుండి పుట్టిన నాయకుడిని అలాంటి వారి పాలనలో నన్ను కూడా ఒక భాగస్వామిని చేసినందుకు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరికీ నేను ఎప్పుడూ ఋణపడి ఉంటానని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో ప్రజా కంటక ప్రజా వ్యతిరేక పాలనకు ముగింపు జరిగి ఇప్పుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన ప్రారంభమై దాదాపుగా 75 రోజులు అయిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నాలుగు పథకాలను ప్రారంభించిందని రాబోయే కాలంలో మిగిలిన పథకాలన్నింటినీ పూర్తి చేస్తుందని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల కోసమే శ్రమిస్తుంది అనే విషయం అందరికీ తెలుసునని గృహజ్యోతి పథకంలో గాని 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పథకంలో గాని లబ్ధిదారుల పేర్లు ఎవరైనా రాకపోతే ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని వెంటనే ఎంపీడీవో కార్యాలయంలో గాని ఎమ్మార్వో కార్యాలయంలో గాని మున్సిపల్ కార్యాలయంలో గాని అధికారులు సంప్రదించి వారికి ఆ స్కీమ్ రాకపోవటానికి గల కారణాలను తెలుసుకొని వెంటనే అమలయ్యేలా చూసుకోవాలని ఈ కార్యక్రమం ప్రతినెలా ఉంటుందని ప్రతి ఒక్క లబ్ధిదారునికి న్యాయం జరుగుతుందని మన ముఖ్యమంత్రి చెప్పారని వారన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్,యంపిపి లు నందినిరవితేజ, సునీత కృపయ్య,కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, కొమ్మ నాగలక్ష్మి ,పందిరి అనిత, గుంజా శ్రీనివాస్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగు నాయక్,ఎంపీటీసీలు బెజ్జం సాయి,జగ్గారెడ్డి చలపతిరావు,కిరణ్, అంజిరెడ్డి ,శంకర్ రెడ్డి మెడ సురేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హజార్, ఉపాధ్యక్షులు సిద్దు నాయక్ బీసీ సంఘం రాష్ట్ర నాయకులు పోలగాని వెంకటేష్ గౌడ్, బుసిరెడ్డి వెంకటరెడ్డి,వార్డు ఇన్చార్జులు కోడిరెక్క ఇంద్ర కుమార్ మేకల శ్రీనివాస్, వెంకటకృష్ణ ,యాదయ్య గౌడ్ బలరామ కృష్ణ గౌడ్ అబ్దుల్లా నాగిరెడ్డి గోవర్ధన చారి,అమృతారెడ్డి, శ్రీనివాస్ ,ఉబ్బపల్లి కాశయ్య హలీం చక్రి కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**-ఖమ్మంపోలీస్ కమిషనర్ సునీల్ దత్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 16 వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అంక్షాలు అమలులో వున్నందున పరీక్ష కేంద్రాల పరిసరా ప్రాంతాలలోని 200 మీటర్ల వరకు ఉదయం 6:00 సాయంత్రం 6:00 వరకు ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సి సి ఎస్) సందర్శించిన పోలీస్ కమిషనర్




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సి సి ఎస్) నీ ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు.నేరాల డిటెక్షన్‌లో సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సి సి ఎస్) మరింత సమర్ధవంతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. బుధవారం నగరంలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సి సి ఎస్) ను పోలీస్ కమిషనర్ సందర్శించారు. ఈ సందర్భంగా నేరాలు, దొంగతనాలు,దోపిడీలు మొదలైన వాటిని గుర్తించడంలో దర్యాప్తు అధికారులకు అందిస్తున్న సహాయాన్ని, పాత నేరాస్థుల కదలికలకు సంబంధించి ముందస్తు సమాచార సేకరణలో సి సి ఎస్ పోలీసులు చూపిన పనితీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేరాల చేధనలో కీలకంగా పనిచేసే సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ను పటిష్ట పరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రాపర్టీ రికవరీ పైన సీసిఎస్ పోలీసులు దృష్టి పెట్టాలని సూచించారు. ఇటీవలి కాలంలో వివిధ రకాలైన నేరాల అదుపునకు అందుబాటులో వున్న ఆధునిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం ద్వారా సత్ఫలితాలు వస్తున్నాయని పెర్కొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## నేడు శ్రీరావుభక్త గెంటేల నారాయణరావు సంగ్రమ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ

### -ముగ్గురు మంత్రులు భట్టి, తుమ్మల, పొంగులేటికి ఆహ్వానం

### -శివ చైతన్య ట్రస్ట్ చైర్మన్ కొలిపాక అన్నపూర్ణ



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజీ భూవిరాళాదాత శ్రీ రామభక్త గెంటేల నారాయణరావు సంగ్రహ జీవిత చరిత్ర పుస్తకావిష్కరణ సభ గురువారం ఎస్ఆర్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తున్నట్లు ఆయన మనుమరాలు, శివ చైతన్య ట్రస్ట్ ఛైర్మన్ కొలిపాక అన్నపూర్ణ తెలిపారు. బుధవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ శ్రీ రామ భక్త గెంటెల నారాయణరావు జీవిత చరిత్ర నేటి వాసులకు తెలియాలని పుస్తకంగా తీసుకొస్తున్నట్లు తెలిపారు. వరంగల్ నుండి విడిపోయిన ఖమ్మం జిల్లాలో డిగ్రీ కాలేజీ లేక సుదూర ప్రాంతాలకు ఉన్నత విద్య కోసం వెళ్లేవారని తెలిపారు. ఈ క్రమంలోనే డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు ప్రభుత్వం అనువుతించినా నిధులు లేక భద్రాచలం రాముడి ధర్మపత్ని సీతమ్మ వారి బంగారు నగలు వేలం వేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. మరుసటి రోజు పత్రికల్లో వార్త చూసిన నారాయుణరావు ఆ కాలేజీ ఏర్పాటకు అయ్యే ఖర్చును తాను భరిస్తానని చెప్పి ఆ రోజుల్లోనే లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఆ నిధులతో వంద ఎకరాలు కొనుగోలు చేసి డిగ్రీ కాలేజీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అందుకే ఆ కాలేజీకి శ్రీరావుభక్త గెంటేలా నారాయుణరావు కాలేజీ అని పేరు పెట్టినట్లు తెలిపారు. అంతటి త్యాగశీలి, మహనీయుడి జీవిత చరిత్ర రాసినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. నేటి తరానికి ఆయన చరిత తెలియాలని పుస్తకంగా మలిచి గురువారం ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఎస్ఆర్‌అండ్‌బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జరిగే ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులను ఆహ్వానించినట్లు తెలిపారు. జిల్లాలోని విద్యాప్రముఖులు, విద్యాప్రియులు, నారాయుణరావు అభిమానులు, కుటుంబ సభ్యులందరూ హాజరై విజయువంతం చేయాలని కోరారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాలకు శాశ్వత సొంత భవన నిర్మాణం ఏర్పాటు చేయాలని వినతి

### -సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తిరుమలాయపాలెం సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ పప్పుల వేణుగోపాల్ ఆద్వర్యంలో రాష్ట మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. తిరుమలాయపాలెం సాంఘీక సంక్షేమ పాఠశాల 2018 సంవత్సరం నుండి ఈనాటి వరకు పుట్టకోటలోని బొమ్మ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రభుత్వం నెలకు 3,30,000 రూపాయలు అద్దె చెల్లిస్తూ నడుపబడుతున్నదని, పాఠశాలలో 598 మంది విద్యార్థులు విద్యనఅభ్యసిస్తున్నారని, ఈ అద్దె భవనంలో కనీస సౌకర్యలు లేక సంవత్సరాల తరబడి సరియైన తరగతి గదులు,వసతి సౌకర్యం, అలాగే మూత్రశాలలు,వంట చేయుటకు గదులు కూడ సరిగా లేకపోవడం వల్ల మా పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, తమరు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని గతంలోనే తిరుములాయపాలెం మండల కేంద్రం లో ఈ పాఠశాలకు ఏడు ఎకరాల( 7) స్థలం ప్రభుత్వం కేటాయించినదని, ఆ స్థలంలో తమరు శాశ్వత సొంత భవన నిర్మాణానికి చర్యలు తీసుకొవాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ విషయమై మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందిస్తూ తొందరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.పి కొప్పుల అశోక్,పేరెంట్స్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమ్ము రవి,సభ్యులు నేతకాని రమేష్,దార సురేష్,తైదల వీరాస్వామి,తోకల రజని సుధాకర్, మోతుకూరి స్వప్న,జెల్ల రాణి,పప్పుల విజయ, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళిక చేపట్టాలి

### -జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మం జిల్లాలో సాధారణ ప్రసవాలను పెంచే దిశగా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ ప్రసవాల పెంపుపై వైద్యాధికారులు, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజీ డాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ ప్రసవాల శాతం పెంచేలా ప్రణాళికాబద్ధ చర్యలు చేపట్టాలని అన్నారు. జిల్లాలో 56 ప్రయివేటు ఆసుపత్రుల్లో 2023 సంవత్సరంలో 10,024 ప్రసవాలు జరగగా, ఇందులో 7,748 (77.29శాతం) సి సెక్షన్ ఆపరేషన్‌తో జరగగా, 2315 (23.09శాతం) మాత్రమే సాధారణ ప్రసవాలు జరిగాయి. ప్రయివేటు ఆసుపత్రుల్లో 80 శాతం వరకు సి సెక్షన్ ఆపరేషన్ల ద్వారా ప్రసవాలు జరుగుతున్నట్లు, ప్రత్యేక కార్యాచరణతో సాధారణ ప్రసవాలు పెంచే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ దిశగా ప్రయివేటు ఆసుపత్రులకు ఎదురవుతున్న సమస్యలపై దృష్టి పెట్టి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టి, సాధారణ ప్రసవాలు చేపట్టేలా, ప్రభుత్వ యంత్రాంగం తరఫున వారికి సహకరించాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు పెంపొందించే దిశగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రైవేట్ ఆసుపత్రిలో సైతం సాధారణ ప్రసవాలు జరిగే విధంగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. అధికంగా సీజెరియన్ ఆపరేషన్ నిర్వహించడాన్ని సమర్ధించమని కలెక్టర్ స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పసి పిల్లల ఆరోగ్యానికి, రోగనిరోధక శక్తిని పెంపొందించేందుకు ప్రసవించిన తర్వాత మొదటి గంట సమయంలో అందించే ముర్రె పాలు కీలక పాత్ర పోషిస్తాయని, అధికంగా సీజెరియన్ ఆపరేషన్ జరగడం వల్ల కేవలం 36 శాతం పిల్లలకు మాత్రమే ముర్రే పాలు అందుతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణ ప్రసవం చేసే అవకాశం ఉన్నప్పటికీ చిన్న చిన్న కారణాలు చూపుతూ సిజేరియన్ ఆపరేషన్ల వైపు వెళుతున్నారని, వీటిపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. జిల్లాలో జరిగే ప్రతి సీజెరియన్ ఆపరేషన్ సంబంధించి సమగ్ర వివరాలు, నివేదిక సమర్పించాలని, ప్రతి నివేదికను ఆడిట్ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. గర్భం దాల్చింది మొదలు పరీక్షల కొరకు వైద్యుల పర్యవేక్షణలో వుంటారని, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిని పరీక్షిస్తూ, సాధారణ ప్రసవం ప్రయోజనాలు, సి సెక్షన్ ఆపరేషన్ల వల్ల కలిగే అనర్ధాలపై గర్భిణీకి, గర్భిణీ కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలో గర్భిణిల వివరాలు వైద్య శాఖ దగ్గర వుంటాయని, వాటి ప్రకారం చెకప్ ఏ రోజున చేయాల్సివుంది, చేయించుకున్నారా లేదా అనేది ప్రతి గర్భిణీ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఇడిడి ప్రకారం ప్రతి రోజు ఎంతమంది వున్నారు, వారి ఆరోగ్య పరిస్థితిని గమనించాలని, సరైన సమయంలో ఆసుపత్రికి వచ్చేలా చూడాలని అన్నారు. 12 ఆసుపత్రులలో ఎక్కువగా సిజేరియన్ కాన్పులు జరగడం గమనించిడం జరిగినదని, దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా ఆసుపత్రుల యాజమాన్యాలను కలెక్టర్ తెలిపారు. సాధారణ ప్రసవాల శాతం పెరగని ఆస్పత్రులపై తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా:సుబ్బారావు, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్, ఆర్.ఎం.ఓ రాంబాబు, డా:బాబు రత్నాకర్, ఢా:రాధిక, ప్రయివేటు ఆసుపత్రుల గైనకాలజిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా మొక్కుబడిగా సామాజిక తనిఖీ సభ

### -మొక్కుబడిగా హాజరైన అధికారులు..










**తరంగాలు/కేసముద్రం/**కేసముద్రం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 14వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను తూతూ మంత్రంగా నిర్వహించడం జరిగింది. ఈ మహాసభకు మొక్కుబడిగా అధికారులు హాజరు కావడం విశేషం. రాష్ట్రంలోని పేద ప్రజలు వలస వెళ్లకుండా ఉండాలని దేశంతో కనీసం వంద రోజులు ఒక మనిషికి పని కల్పించాలని ఉద్దేశంతో ప్రవేశపెట్టిన ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో అధికారుల తీరు ఉత్తుత్తి హామీ పథకంలో మారిందని సమావేశానికి హాజరైన ప్రజలు వాపోయారు. 2021 జూన్ నుండి 2023 మార్చి నెల వరకు జరిగిన ఉపాధి హామీ పథకం పనులపై గ్రామాలలో సామాజిక తనిఖీని డిఆర్పీల ఆధ్వర్యంలో నిర్వహించి అనంతరం మండలంలో మహాత్మా గాంధీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో జరిగిన సమస్యలను గుర్తించిన సామాజిక తనిఖీ బృందం మండలంలోని కేసముద్రం స్టేషన్ గాంధీ నగరం ధనసరి సబ్ స్టేషన్ తండాలలో జరిగిన అవకతవకలను మండల సభలో సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల వివరాలు, నగదు చెల్లింపులు సంబంధించిన తదితర అంశాలను, రైతులు లకు సంబంధించిన వ్యవసాయ భూముల్లో నాటిన మొక్కల పెంపకం సంబంధించినటువంటి వివరాలను తెలియజేశారు. సబ్ స్టేషన్ తండ గ్రామపంచాయతీకి చెందిన నర్సరీ వాచర్ రోజువారీగా పనిచేసిన ఇప్పటివరకు నాకు డబ్బులు రాలేదని, నేను నర్సరీలో పని చేస్తే వేరే వారికి డబ్బులు చెల్లించడం జరిగిందని వినతి పత్రం ద్వారా అదనపు డిఆర్డిఓ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వెంటనే పనిచేసిన వాచారుకు డబ్బులు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా అదనపు డిఆర్డిఓ శాంతా కుమారి మాట్లాడుతూ ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనుల విషయంలో జరిగినటువంటి అంశాలపై కూలీల నగదు చెల్లింపు విషయంలో ఉపాధి హామీ పని చేయకుండా డబ్బులు తీసుకున్నటువంటి లబ్ధిదారులు రిటర్న్ గా డబ్బులను తిరిగి చెల్లించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా మొక్కల పెంపకంతో సరైన పెంపకం చేయనటువంటి రైతులు తీసుకున్నటువంటి డబ్బులు తిరిగి చెల్లించాలని ఆయా గ్రామాలలో చెల్లింపుల విషయంలో గుర్తించిన వాటిపై మాస్టర్లు లేకుండా రికార్డు లేకుండా పేమెంట్ చేయడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శిలు, కంప్యూటర్ ఆపరేటర్లు తిరిగి డబ్బులను చెల్లించేల జరిమానా విధించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, ఎంపీపీ ఓలం చంద్రమోహన్, ఎంపీడీవో ఎన్. వివేక్ రామ్ , జిల్లా అబుట్స్ మెన్ ఆదామ్, పి ఆర్ ఏ ఈ మానస, ఏపీవో ప్రదీప్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ వేడుకలు




పినపాక/తరంగాలు
జాతీయ సైన్స్ డే సందర్భంగా ఎక్సెలెంట్ బాషా హై స్కూల్ నందు సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు అనేక నమూనాలు తయారు చేసి ప్రదర్శన చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బండారు నరేంద్ర మాట్లాడుతూ దేశీయ సాంకేతికతను ఉపయోగించి సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో మన శాస్త్రవేత్తలు సాధించిన విజయాన్ని ఈ థిమ్ తెలియజేస్తుంది గత పది సంవత్సరాల కాలంలో సైంటిఫిక్ రంగాల్లో భారతదేశం గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఆయన అన్నారు .అదే విధంగా ప్రిన్సిపాల్ అంకం సురేష్ మాట్లాడుతూ రాబోయే కాలంలో సైన్స్ టెక్నాలజీ మరింతగా అభివృద్ధి చెందుతుంది అని, విద్యార్థులు ఆ దిశ గా తమ ఆలోచన ధోరణి అలవార్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్ చైర్మన్ ఎండీ ఖాదర్, కరస్పాండెంట్ ఎండీ యూసుఫ్ షరీఫ్, డైరెక్టర్స్ ఎండీ యాకుబ్ షరీఫ్ ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ సురేష్ సైన్స్ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ డే






తరంగాలు/కేసముద్రం/
శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో సైన్స్ డే కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ సర్పంచ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం రమ నాగేశ్వరావు, బుధవారం కేసముద్రం పట్టణ కేంద్రంలోని శ్రీ చైతన్య ప్రైవేట్ పాఠశాలలో సి.వి.రామన్ భారతదేశానికి చెందిన భౌతిక శాస్త్రవేత్త. రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టాడు.ఆయన పరిశోధన ఫలితాన్ని ధ్రువపరిచిన రోజును (ఫిబ్రవరి 28) జాతీయ సైన్స్ దినోత్సవంగా సందర్భంగా సైన్స్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్,కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం రమ నాగేశ్వరరావు పాల్గొని,రిబ్బన్ కట్ చేసి,విద్యార్థులు చేసిన పరికరాలను సందర్శించి అభినందించారు.అనంతరం ఉపాధ్యాయులు బృందం అల్లం రమ నాగేశ్వరరావు ను సన్మానించారు.

## సైన్స్ తోనే మానవ ప్రగతి బండారు నరేందర్




తరంగాలు/కేసముద్రం/
బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలువల యందు జాతీయ సైన్స్ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా పాఠశాలలో సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో సత్కరించడం జరిగింది. తదుపరి పాఠశాలలో ఫైన్స్ కు సంబంధించిన విషయాలతో రంగవల్లి కార్యక్రమం, ప్రయోగాల ప్రదర్శన కార్యక్రమం, డ్రాయింగ్ పోటీలు, క్విజ్ కార్యక్రమం, ఉపన్యాస పోటీలు మరియు వ్యాసరచన నిర్వహించడం జరిగింది. అటు జరిగిన సమావేశానికి ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ మానవ ప్రగతికి మానవ సుఖమయ జీవితానికి ఫైన్ ఎంతగానో దోహదపడుతుందని శాస్త్రవేత్తలు తమ జీవితాలను త్యాగం చేసి ఆవిష్కరణ చేయడం వలన మానవ జీవితం ఆనందమయంగా తయారైందని, సైన్స్ అభివృద్ధితోపాటు వినాశకారి కూడా, విద్యార్థులు రెండింటి మధ్య తేడా తెలుసుకొని అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వేముల నాగేందర్, రాగి బిక్షపతి, జీవశాస్త్ర ఉపాధ్యాయులు సిహెచ్ వెంకటరమణ నరసయ్య, బి మాధవి మరియు తండ సదానందం, ఎం ఏకాంబరం, వి రాజేంద్ర చారి, జి రోజా రాణి, సిహెచ్ రత్నమాల, వి రాము, ఏ వెంకటేశ్వర్లు, ఏ బలరాం, ఆర్ లక్ష్మీనారాయణ సిఆర్పి ఉదయ్, ఆఫీస్ సబార్డినేట్ యు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ఆదాయ వనరులు పెంచే దిశగా ప్రణాళిక చేపట్టాలి

**-ఖమ్మం నగర మేయర్ పునుకోల్లు నీరజ**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో, ఖమ్మం కార్పొరేషన్ ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టి కార్పొరేషన్‌లో ప్రత్యేక మార్పులు తీసుకురావాలని నగర మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, నగర మేయర్ ఆధ్యక్షతన బుధవారం జరిగిన బడ్జెట్ సమావేశంలో 2023-24 సవరణ 220.54 కోట్లు, 2024-25 ఆర్థిక సంవత్సరపు బడ్జెట్ రూ.187.86 కోట్లతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాబోయో ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు. శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని, వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు కార్పొరేషన్ నిదులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇవ్వడం జరిగిందన్నారు. బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిసరిగా గ్రీనరీ కొరకు వినియోగించాలని, గృహా, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, నగర ప్రజల అవసరాలకనుగుణంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయడం జరగుతుందన్నారు. 2023- 24కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి సవరించిన 78.68 కోట్లకు ఆమోదం తెలిపారు. 2024-25కు సంబంధించి మున్సిపల్ సాధారణ నిధుల నుండి రూ.80.67 కోట్లు బడ్జెట్‌ను ఆమోదించడం జరిగింది. శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ బడ్జెట్ అంచనాలకు అనుగుణంగా పనులు చేపట్టి పూర్తి చేయాలన్నారు. గ్రీనరీకి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించలన్నారు. మున్సిపల్ ఆదాయంకు సంబంధించి పూర్తి స్థాయిలో అద్దెలను వసూలు చేసి ఆదాయం పెంపొందించుకోవాలన్నారు. కార్పొరేటర్లు నగరంలో



త్రాగునీటి సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నగరంలో పారిశుధ్య వ్యవస్థను మరింత మెరుగుపర్చి పట్టణాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దాలన్నారు. సమావేశంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఫాతిమా జొహరా, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెన్సి జీవితానికి భరోసాగా ఉంటా

**- ఎంపి మాలోత్ కవిత**

**-ప్రిన్సి తల్లిదండ్రులకు భరోసా కల్పించి 20వేల ఆర్థిక సహాయం చేసి వైద్యులకు మెరుగైన సదుపాయం అందించాలని కోరిన ఎంపీ కవిత.**

**-అర్పణపెల్లి గ్రామం పై ఉన్న మమకారాన్ని పోనిచ్చుకొని మహబూబాబాద్ బారాస జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత**

**-స్వంత పిఎ తో నీలోఫర్ ఆసుపత్రి కి పంపే ఏర్పాట్లు**

**-ఆపదలో ఉన్న మమ్మల్ని అక్కున చేర్చుకున్న కవితమ్మకు మా పాదాభివందనం ప్రిన్సి తండ్రి బత్తుల నరేష్**



తరంగాలు/కేసముద్రం/
హిమోఫిలియా వ్యాధితో బాధపడుతున్న కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామానికి చెందిన బత్తుల నరేష్ కూతురు ప్రిన్సి కి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు ఎంపి కవిత ,హీమోపిలియా స్పెషలిస్ట్ డాక్టర్ రమణ కు విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీ సాయంత్రం ప్రిన్సి అనుకోకుండా వాంతులు కావడంతో వెంటనే మహబూబాబాద్ లోని ప్రైవేట్ చిల్డ్రన్ హాస్పిటల్ కి తీసుకువెళ్లగా అక్కడ విషయము సీరియస్ గా ఉందని చెప్పగా వరంగల్ లోని చిల్డ్రన్ హాస్పిటల్ కి తీసుకెళ్లారు. అక్కడ కూడా పరిస్థితి విషమంగా ఉందని చెప్పగా అక్కడ నుండి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని లిటిల్ స్టార్ హాస్పిటల్ లో జాయిన్ చేయగా అక్కడ ప్రస్తుతం హీమోఫిలయా వ్యాధితో ఇబ్బంది పడుతుందని డాక్టర్లు నిర్ధారించారు. తద్వారా పాపకి రోజుకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవసరం పడుతుందని వాట్సాప్ మీడియా మాధ్యమాల ద్వారా మరియు గ్రామంలోని పలువురు ద్వారా విషయం తెలుసుకున్న మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు కవిత ప్రిన్సి దగ్గరికి వెళ్లి వారి తండ్రి నరేష్ తో మాట్లాడి ప్రిన్సి కి ఎటువంటి ఆపద కలగకుండా నేను దగ్గరుండి చూసుకుంటానని ఆమె కు అవసరపడు తక్షణ ఖర్చులకోసం 20000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. అంతేకాకుండా డాక్టర్ రమణ తో మాట్లాడి ఎటువంటి ప్రాణాపాయ స్థితి కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు .ఇంకా మెరుగైన సౌకర్యం కోసం ఎంపి కవిత తన పిఎ ను అక్కడే ఉంచి నీలోఫర్ ఆసుపత్రి కి పంపిస్తామన్నారు.ఈ సందర్భంగా ఆపదలో



వచ్చిన కవితమ్మకు మేము జీవితాంతం రుణపడి ఉంటామని పెన్సి తండ్రి నరేష్ రెండు చేతులు జోడించి కృతజ్ఞతా భావాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా అర్పనపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేక కృత్ఞతలు తెలియజేసి మాకు ఎల్లప్పుడూ మాకు అండగా ఉండాలని కోరారు.

# భారత్ సంకల్ప యాత్రకు ప్రజలు తరలి రావాలి

**-కార్నర్ సమావేశానికి రానున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.**

**-సభాస్థలిని పరిశీలించిన బిజెపి నాయకులు**

తరంగాలు /పరకాల:
తెలంగాణ రాష్ట్రానికి నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ పథకాలను వివరించే లక్ష్యంగా భారత్ సంకల్ప యాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామాలయం నుండి ప్రారంభమై ఖమ్మం, ములుగు, భూపాలపల్లి జిల్లాల మీదుగా గురువారం సాయంత్రం పరకాలకు రాబోతుంది దానికి ప్రజలందరూ భారీగా తరలివచ్చి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాల్సిందిగా వరంగల్ పార్లమెంటరీ ప్రబారి మురళీధర్ గౌడ్ కోరారు. పరకాల పట్టణంలో కార్నర్ సమావేశంలో నిర్వహించే సభ సలి పరిశీలించిన బిజెపి నాయకులు. తర్వాత పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో సంకల్పయాత్ర సమీక్ష సమావేశం పార్టీ



నాయకులు కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ పరకాలలో జరగబోయే కార్నర్ సమావేశానికి పరకాల నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలను భారీగా తరలించాలని కోరారు. ఈ సంకల్ప యాత్రలో తెలంగాణ రాష్ట్రానికి నరేంద్రమోడీ చేసిన సంక్షేమ పథకాలను వివరించే ఉద్దేశంతో జరుగుతుందని, ప్రజలందరికీ బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఇచ్చిన సంక్షేమ పథకాలను తెలిసే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు ,కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంటు సభ్యులను గెలిపించుకొని నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి ,డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, బిజెపి నాయకులు దేవునూరి మేఘనాథ్ , ఆర్పీ జయంత్ లాల్, ములుక ప్రసాద్, పగడాల రాజకుమార్, బెజ్జంకి పూర్ణ చారి, ఎర్రం రామన్న, గాజుల నిరంజన్, కుక్కల విజయ్, మార్త రాజభద్రయ్య, రాధారపు శివకుమార్, ఎరుకల దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్ చైర్ ల పంపిణీ






పినపాక/తరంగాలు
మణుగూరు పట్టణంలోని సాయిబాబా గుడి ప్రాంగణం లో జరిగిన దివ్యాంగుల వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమంలో డిస్టిక్ ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో 15 మంది దివ్యాంగులకు డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ ఫౌండింగ్ నెంబర్ బయ్యన బాబు రావు చేతుల మీదుగా వీల్ చైర్స్ ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ కోఆర్డినేటర్ బయ్యన బాబురావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నారై ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలకు హాస్పిటల్స్ కు అలాగే నిరుపేద వాళ్ళకి దాదాపుగా 9 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేసినట్టు తెలియజేశారు. అనేక పాఠశాలలో డిజిటల్ క్లాసెస్ ని అలాగే హాస్పిటల్స్ లో కావలసినటువంటి మౌలిక సదుపాయాలని కరోనా టైంలో హాస్పిటల్స్ కావలసినటువంటి వివిధ పరికరాల్ని ఎన్నారై ఫౌండేషన్ అందించిందని అలాగే ఎవరైతే పేదరికంలో ఉండి వారికి కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నారో, అలాంటివారికి వీల్ చైర్స్ రూపంలో గానీ, కుట్టుమిషన్ల రూపంలో తోపుడుబండ్ల రూపంలో స్థానిక సంస్థల స్థానిక సామాజికవేత్తల సహకారంతో అనేక కార్యక్రమాలు చేస్తున్నట్టుగా తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన స్థానిక పూజారి ,సామాజికవేత్త గిరి ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎన్నారై ఫౌండేషన్ భద్రాద్రి జిల్లా ప్రతినిధి, టీచర్ తుక్కానీ శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు,నరేష్, గుడిపుడి కోటేశ్వరరావు, గాండ్ల సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాల వ్యవసాయ మార్కెట్ కమిటీల బడ్జెట్ పరిశీలన

తరంగాలు/కేసముద్రం/



బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రం నందు ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించిన వ్యవసాయ మార్కెట్ కమిటీల బడ్జెట్ 2024 25 కు సంబంధించి పరిశీలన కార్యక్రమం సంయుక్త సంచాలకులు వారి ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేసముద్రం మార్కెట్ కమిటీ పర్సన్ ఇంచార్జ్ మరియు సహాయ సంయుక్త సంచాలకులు మరియు వరంగల్ మహబూబాబాద్ జనగాం జిల్లాల మార్కెటింగ్ అధికారులు మరియు కార్యదర్శులు ఇటి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ కేసముద్రంలో పర్యవేక్షకులుగా పనిచేస్తూ పదోన్నతి పై సహాయ కార్యదర్శిగా వరంగల్ కు వెళ్తున్న జి రాజేందర్ కు ఆత్మీయ సన్మాన వీడుకోలు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ చైర్మన్ మరి నారాయణ రావు, మరియు చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు రైతు సంఘ ప్రతినిధులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, కార్మిక సంఘం ప్రతినిధులు శ్రీధర్, మరియు కంచ వెంకన్న, దడవాయ సంఘ ప్రతినిధులు మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొనడం జరిగింది

## ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కావడంతో ఇంటర్ పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు,ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని,సెక్షన్ 144 అమలు లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రజలు గుంపులు ఉండకుండా జాగ్రత్త పడాలని అలాగే అనుమతులు లేకుండా సభలు సమావేశాలు నిర్వహించడం చేయరాదని, ముఖ్యంగా పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలోని జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని, ముఖ్యంగా సిసి కెమెరాల పనితీరుపై సంబందిత పరీక్షా కేంద్రం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేశించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**-మానవజాతి పురోగతికి మూలం విజ్ఞానశాస్త్రం**

**-శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ వినయ్ రెడ్డి**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి ;హన్మకొండ కిషన్ పుర లోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని సైన్స్ ఫెయిర్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్య శాఖ అధికారి రామక్రిష్ణ రాజు హాజరై సైన్స్ ఫెయిర్ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రసాంకేతిక అంశాల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ వినయ్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ మన దైనందిన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితాన్ని మనం ఊహించలేము. ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది నడిపిస్తున్నది.. సైన్స్ మాత్రమేనన్న విషయం అందరికీ తెలిసిందేనని భారత శాస్త్రవేత్త సీవీ రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొన్నారు. ఆ రోజును పురస్కరించుకొని దేశంలో జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహించుకుంటామని ముఖ్యంగా రోజువారీ జీవితంలో సైన్స్ ప్రాముఖ్యత దాని ఉపయోగాలను ప్రజలలో వ్యాప్తి చేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారని,సాంకేతిక విద్య, నైపుణ్యాల వృద్ధి, భవిష్యత్‌లో సైన్స్ పరంగా సాధించాల్సిన ప్రగతి పరంగా విద్యార్థులు, యువతను ప్రోత్సహించడం. అలాగే సర్ సీవీ రామన్ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ జాతీయ సైన్స్ డే ను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమములో ఛైర్మెన్ శ్రీధర్,డైరెక్టర్ శ్రీ విద్య, ఏజీఎం రాజేశ్వర్ రెడ్డి,కో ఆర్డినేటర్ మహేష్, ప్రిన్సిపల్ వినయ్ రెడ్డి,ఇన్చార్జి ప్రణీత,డీన్ ప్రవీణ్, సీ - ఇంఛార్జి లుబీన కైనాజ్,సైన్స్ ఉపాధ్యాయులు,ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు,తల్లిదండ్రులు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగర్ల



తరంగాలు /నడికూడ:
బుధవారం రోజున హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం నడికూడ మండల కేంద్రంలోని కీ.శే.తోర్నే అనిల్-కవిత ప్రదమ పుత్రిక రేష్మ. ఓంకార్ ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు ఆరె సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే శివాజీ, ఉపాధ్యక్షుడు కొల్లూరి కండేరావు, ముఖ్య సలహాదారులు పేర్వాల లింగమూర్తి, నడికూడ మండల అధ్యక్షుడు లోకటి నగేశ్, సీనియర్ నాయకులు వాంకే రాజయ్య, మోకిడే రాజు, తోర్నే శ్రీకాంత్ గోరి కొత్తపల్లి మండల నాయకులు రగుసాల తిరుపతి,తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గురై అనంత లోకాలకు



తరంగాలు /నడికూడ:
నడికుడ మండలం కంటాత్మకూర్ గ్రామానికీ చెందిన మేడిపెల్లి రాజ శ్రీనివాస్ శీ వీరమల్లు, 49 సం"లు, మంగళి అనునతడు కుటుంబ విషయంలో తన భార్య తో జరిగిన చిన్న గొడవ విషయంలో మనస్తాపం చెంది అదే రోజు ఇంట్లో నుండి వెళ్లి గ్రామ శివారులో గల మాటు వాగు లో దూకి ఆత్మహత్య చేసుకోగా బుధవారం రోజు మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో వాగులో నీటిపై తేలి ఉండగా చూసి వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా, అతని కొడుకు మేడి పెల్లి కౌశిక్ పిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు

## వైస్ ఎంపీపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎలిపెద్ది శైలజ



పినపాక/తరంగాలు
కరకగూడెం మండల వైస్ ఎంపీపీ గా ఎంపీపీ ఎంపీటీసీ లతో కలిసి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎలిపేద్ది శైలజ కి శుభాకాంక్షలు తెలియ తెలియజేయ్యడం జరిగింది. ఈ సందర్బంగా బుధవారం కరకగూడెం మండల ఎంపీడీఓ ఆఫీస్ నందు వైస్ ఎంపీపీ గా నియామక పత్రాన్ని అందుకున్న శైలజ కి శుభాకాంక్షలు తెలియ జెసిన ఎంపీపీ రేగా కాళికా కో అప్షన్ సభ్యులు ఎస్ కె సౌంద్ పాషా ఎంపీటీసీ ఎల్లబోయిన మునింద్ర, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల సోమయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, ఎలిపేద్ది శ్రీనివాస్ రెడ్డి,సోషల్ మీడియా అధ్యక్షులు చిట్టీమల్ల ప్రవీణ్..

## పీఎం సూర్యగర్ ఉచిత విద్యుత్ పథకం

**-హన్మకొండ పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంత్ నాయక్**




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం సూర్యగర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హన్మకొండ పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంతునాయక్ పిలుపునిచ్చారు. అవసరమైతే సిబ్బందికి వివరాలు తెలియజేయాలని కోరారు. నెలకు 150 యూనిట్ల ఉచిత విద్యుత్ పొందేందుకు 1-2కేవీ సోలార్ ఫ్యాన్ ఇంటిపై లేదా ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకోసం రూ. 30,000 సబ్సిడీ ఇస్తారు. అలాగే 150-300 యూనిట్ల విద్యుత్ వినియోగిస్తే 2-3 కేవీ సోలార్ ఫ్యాన్ వేయాలని, దీనికి రూ.60 వేలు సబ్సిడీ ఉంటుందన్నారు.అలాగే 300 యూనిట్లకు మించి అవసరమైతే 3కేవీ, సోలార్ ఫ్యాన్ బర్డ్ ఏర్పాటు చేసుకోవాలని కోవా తెలిపారు. అవసరమైన వారు సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

# నిరుద్యోగులు ఐదు నెలల ఉచిత శిక్షణ ను సద్వినియోగం చేసుకోండి

**-డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చుంచు రాజేందర్...**




**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అద్యయన కేంద్రం వరంగల్ జిల్లా (ఉమ్మడి) శాఖ అధ్వర్యంలో నిర్వహించే 5 మాసాల ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేది 06.03.2024 కలదని వరంగల్ ఉమ్మడి జిల్లాలో గల డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ,ఎస్టీ, బి.సి నిరుద్యోగులు రాష్ట్ర ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ ద్వారా 5 మాసాల పాటు వివిధ ఉద్యోగాలకు నిర్వహించే పోటీ పరిక్షలకు హన్మకొండలో గల షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 23.02.2024 నుంచి 06.03.2024 వరకు వెబ్ సైట్ నందు ఎస్సీ,ఎస్టీ,బి.సి అభ్యర్ధుల వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ హనుమకొండ జిల్లా కమిటీ సభ్యులు చుంచు రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ అర్హులైన వారికి 10.03.2024 (ఆదివారం) న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సుబేదారి హన్మకొండలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 1.00 వరకు పరీక్ష నిర్వహించబడుతుంది.

ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్ధులకు 18.03.2024 నుంచి 17.08.2024 వరకు ఆర్.టి.సి కాలనీ వడ్డేపల్లి,హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్ లో తరగతులు నిర్వహించబడుతాయి.శిక్షణా కాలములో రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల తో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి ఉద్యోగాల పోటీ పరీక్షలకు భోజన,వసతితో కూడిన ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏదేని ప్రభుత్వ సంక్షేమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు. పూర్తి వివరములకు 9394528231, 9542834507, 9676359439 బి. నిర్మల షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి హన్మకొండ జిల్లా డా.కె..జగన్ మోహన్ సంచాలకులు,యస్సీ స్టడీ సర్కిల్ హన్మకొండ. వరంగల్,చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులను సంప్రదించాలని తెలిపారు.

# ఇంటర్ పరీక్షా కేంద్రాలను అస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





**తరంగాలు /వరంగల్ ప్రతినిధి**
బుధవారం వరంగల్ నగరం లోని పోచమ్మ మైదాన్ ఎస్ ఆర్ కళాశాల, కృష్ణకాలనీ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇంటర్మీడియెట్ పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన దృష్ట్యా ఆయా కళాశాలలలో ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు.నిఘా నేత్రాల ఏర్పాటును,పనితీరు,పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలను పరిశీలించారు.పరీక్ష జరుగుతున్న తీరు,విద్యార్థుల హాజరు వివరాలు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్లు, కళాశాల ప్రిన్సిపాళ్లు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రంలోని పరీక్ష గదులను పరిశీలించి పరీక్షలు రాస్తున్న అభ్యర్థులకు పరీక్షా కేంద్రంలో కల్పించిన ఫర్నిచర్, త్రాగునీరు, ప్రథమ చికిత్స వంటి సౌకర్యాలు పరిశీలించారు.విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా తగిన మౌలిక సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట స్థానిక తహశీల్దార్ మహమ్మద్ ఇక్బాల్,ఆర్ ఐ జలపతి,పరీక్ష కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు,ప్రిన్సిపాళ్లు తదితరులు ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణాలను అరికట్టేందుకే చెక్ పోస్ట్ లు ఏర్పాటు

**- తహసీల్దార్ సూర్య నారాయణ**





**పినపాక/తరంగాలు**
ఇసుక, మట్టి అక్రమ రవాణాను అరికట్టేందుకు పినపాక మండలంలో రెండు చోట్ల చెక్పోస్టులు ఏర్పాటు చేశామని పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ తెలియజేశారు. బుధవారం పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో, దుగినే పల్లి వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఇసుక రవాణాపై గట్టి నిఘా పెట్టి చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు పర్యవేక్షిస్తున్నామని తెలియజేశారు. అనుమతులు లేకుండా ఇసుక మట్టి రవాణా చేస్తే మైనింగ్ వాల్టా చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ దిలీప్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# వారణాసిలో ఎంపీ వద్దిరాజుకు అభిమానుల అరుదైన గౌరవం

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఉత్తరప్రదేశ్ రాష్ట్రం వారణాసిలో ఎంపీ వద్దిరాజు అభిమానులు ఘనంగా సత్కరించారు. రాజ్యసభకు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రవిచంద్ర అధికార పర్యటనలో భాగంగా వారణాసికి వెళ్లారు.అక్కడ జరుగుతున్న పెట్రోలియం, సహజవాయువు పార్లమెంటరీ స్థాయీ సంఘం సమావేశానికి రవిచంద్ర హాజరైన విషయం తెలిసిందే.ఈ సమాచారం తెలుసుకున్న ఉత్తర ప్రదేశ్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి విశ్వాస్ రావుతోపాటు మరో స్థానిక నాయకుడు రవిచంద్ర బస చేసిన హెూటల్ కు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రవిచంద్రకు కాశీ విశ్వేశ్వరుని ఫొటోను బహూకరించి, శాలువాతో సత్కరించారు.ఈ విధంగా ఎంపీ రవిచంద్ర పట్ల తనకున్న అభిమానాన్ని విశ్వాస్ రావు చాటుకున్నారు. ప్రముఖ న్యాయవాది, బాడీ బిల్డర్స్ ఫెడరేషన్ జాతీయ ఉపాధ్యక్షుడు స్వామి రమేష్ కుమార్ ఖమ్మంలో పలుసార్లు నిర్వహించిన పోటీలకు హాజరైన విశ్వాస్ రావు ఎంపీ వద్దిరాజు మర్యాద,ఆప్యాయత,మంచితనాన్ని దగ్గరగా చూసి ఆయన పట్ల అభిమానాన్ని పెంచుకున్నారు.



# గాడేపల్లి జడ్పీఎస్ పాఠశాల యందు జాతీయ సైన్స్ దినోత్సవం



**తరంగాలు /సంగెం**
జడ్పిపిఎస్ గాడేపల్లి పాఠశాల యందు జాతీయసైన్సు దినోత్సవము సందర్భముగా రంగవల్లి , క్విజ్ , వ్యాస రచన పోటీ ,చిత్రలేఖనం మరియు ప్రయోగాల నిర్వహణ వంటి వేరువేరు పోటీలు నిర్వహించినారు .తదనంతరము ప్రధానోపాధ్యాయులు వెంకన్న అధ్యక్షతన సమావేశము నిర్వహించబడినది మొదటగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందము చే ఫణి సైన్స్ ప్రతిజ్ఞ చేయించారు విద్యార్థులకు స్ఫూర్తి దాయక మైన సందేశాన్ని ప్రధానోపాధ్యాయులు అందచేశారు సైన్స్ ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ మరియు కృష్ణవేణి విద్యార్థులచే భౌతిక శాస్త్రము ,జీవశాస్త్రము లో ఉన్న వివిధ ప్రయోగాలు విద్యార్థులచే చేయించారు విద్యార్థులు అందరూ చురుకుగా పాల్గొన్నారు విద్యార్థులు ప్లాస్టిక్ వినియోగము వలన కలిగే నష్టాలు గూర్చిన ఏకపాత్రను ప్రదర్శించారు ఈ కార్యక్రమము యందు పాఠశాల ఉపాధ్యాయులు పాపిరెడ్డి సంధ్యారాణి ఫణి రమేష్ ,శంకరయ్య మరియు పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షులు పసునూరి భాస్కర్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు ..

# నా కోసం ట్రాఫిక్ ఆంక్షలతో ప్రజలని ఇబ్బంది పెట్టొద్దు

**-వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** :ఖమ్మం టౌన్ లో తన పర్యటనలో భాగంగా ట్రాఫిక్ ఆంక్షలు విధించవద్దనీ, సాధారణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశించారు. ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో చిన్నపిల్లల దగ్గర నుండి ముసలి వారి వరకు ట్రాఫిక్ లో తిరుగుతారు. కనుక వారికి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ట్రాఫిక్ పోలీసు వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు సాదు రమేష్ రెడ్డి, పోలీసు ఉన్నతాధికారులు ఖమ్మం ఎసిపి రమణమూర్తి, ఖమ్మం ట్రాఫిక్ ఏసీపి శ్రీనివాసులు, ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసులే కాదు జైలుకెళ్ళడానికైనా సిద్ధం

**-వరంగల్ ఎంపీ అస్పిరెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ...**

**తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి:**
ప్రజల సంక్షేమం కోసం ఎన్ని కేసులు పెట్టిన భయపడే ప్రసక్తే లేదని, జైలు కు వెళ్ళడానికైనా సిద్ధం అని వరంగల్ ఎంపీ అస్పి రెంట్ డాక్టర్ పెరుమండ్ల రామకృష్ణ అన్నారు. గత బిఅర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు కేసులు నమోదు చేశారు.బుధవారం హన్మకొండ జిల్లా న్యాయస్థానానికి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రామ కృష్ణ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అక్కసుతో ఎన్ని కేసులు పెట్టిన, ఒక్క రోజు కూడా భయపడకుండా ప్రభుత్వ వ్యతిరేక విధానాల పైన, నిరంకుశ కెసిఆర్ పాలన పైన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తల పోరాటం ఫలితమే ఈ రోజు తెలంగాణ రాష్ట్రం లో ప్రజా పాలన ఏర్పడిందని,రేవంత్ కి ప్రజలు పట్టం కట్టారన్నారు. వరంగల్ జిల్లాలో నాయిని ఆధ్వర్యంలో ఎన్నో ఉద్యమాల కారణంగా జిల్లాలో కాంగ్రెస్ బలంగా వుందని అన్నారు. వీరితో పాటు బంక సరళ , కార్తిక్ , అయ్యూబ్ , పృథ్వి , రమేష్ , సరంగం , తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు

## ఆన్‌లైన్‌లో ఆవుల కొనుగోలులో మోసపోయిన రైతు



తరంగాలు డెస్క్ : భారత్‌లో ఆన్‌లైన్ సర్వీసులు అధికమవడంతో గ్యాడ్జెట్స్ నుంచి గ్రాసరీస్ వరకూ అందుబాటు ధరల్లో అన్నీ లభిస్తున్నాయి. అయితే ఆన్‌లైన్‌లో మనం చూసినవన్నీ సరైనవే అనుకోవడం పొరపాటే. పెరుగుతున్న డిజిటల్ వేదికలతో స్కామర్లు కూడా అమాయకులను లక్ష్యంగా చేసుకుని ఆన్‌లైన్ వేదికగా రెచ్చిపోతున్నారు. రోజుకో తరహా స్కామ్‌తో అమాయకులకు టోకరా వేస్తూ అందినకాడికి దోచుకుంటున్నారు. ఇక లేటెస్ట్‌గా గురుగ్రాంకు చెందిన డెయిరీ రైతు ఆన్‌లైన్‌లో ఆవులు కొనుగోలు చేస్తూ రూ. 22,000 పోగొట్టుకున్నాడు. పండాలాలో నివసిచే సుఖ్బీర్ (50) అనే రైతు ఆన్‌లైన్ స్కామ్‌లో మోసపోయాడు. ఆఫ్‌లైన్ రేట్స్‌తో పోలిస్తే చాలా తక్కువ ధరకు ఆన్‌లైన్‌లో ఆవులను విక్రయించే ప్రకటన సుఖ్బీర్ చూశాడు. ఈ డీల్ గురించి తన తండ్రి ఆరా తీయడంతో ఆయన వాట్సాప్‌కు ఆవుల ఫొటోలు పంపారని, ఒక్కో ఆవును రూ. 35,000కు విక్రయిస్తామని ఆఫర్ చేశారని సుఖ్బీర్ కుమారుడు ప్రవీణ్ వెల్లడించాడు. అయితే నాలుగు ఆవులు కొనుగోలు చేస్తానని తన తండ్రి తెలుపగా వారు ధరను రూ.95,000కు తగ్గించారని చెప్పాడు. ఆ ఆవులు గోశాలలో నమోదయ్యాయని తప్పుడు సమాచారం ఇచ్చారని తెలిపాడు. ఇది సరైన డీల్ అనుకున్న సుఖ్బీర్ జనవరి 19, 20 మధ్య రూ. 22999 విలువైన లావాదేవీలు జరిపాడు. స్కామర్లు మరింత డబ్బు డిమాండ్ చేయడం, వాస్తవంగా ఆవులు కొనుగోలు చేసేందుకు లేకపోవడంతో అనుమానం వచ్చిన సుఖ్బీర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ వ్యవహారం వెలుగుచూసింది.

## ఆస్తి కోసం అత్తమామాలపై కాల్పులు



మంచిర్యాల తరంగాలు:
పెళ్లి సమయంలో ఇచ్చిన కట్నకానుకలు సరిపోలేదని ఓ అల్లుడు దారుణానికి పాల్పడ్డాడు. మరింత ఆస్తి కావాలని డిమాండ్ చేస్తూ అత్తమామలపై తుపాకీతో రెండు రౌండ్ల కాల్పులు జరిపాడు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని సాలిగామా గ్రామంలో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఆస్తి కోసం అల్లుడు నరేందర్ తమపై కాల్పులు జరిపినట్లు అత్తమామలు పోలీసులకు తెలిపారు. అయితే ఈ కాల్పుల్లో తమకు ఎలాంటి గాయాలు కాలేదన్నారు. బుల్లెట్లు గోడకు తగిలాయని చెప్పారు. కాల్పుల అనంతరం నరేందర్ పారిపోయినట్లు పోలీసులకు తెలిపారు. విచారణ కొనసాగుతోందని ఏసీపీ రవి కుమార్ పేర్కొన్నారు.

## ప్రజలు నాకు ఐదేండ్లు విశ్రాంతి ఇచ్చారు

తరంగాలు హైదరాబాద్ : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపీగా పోటీ చేయాలనే ఆసక్తి తనకు లేదని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమయం కలిసిరాక సంగారెడ్డిలో ఓడిపోయాను. ప్రజలు నాకు ఐదేండ్లు విశ్రాంతి ఇచ్చారు. వారందరికి కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ మెదక్ ఎంపీగా ఎవరిని నిర్ణయిస్తే వాళ్లే అభ్యర్థి అన్నారు. గెలిపిస్తే పని చేస్తా ఓడిపోతే విశ్రాంతి తీసుకుంటానని చెప్పారు.



# దొరికిన వస్తువులను పోలీష్‌స్టేసన్‌లో అప్పగించాలి

-అలాంటి వస్తువులను తమ దగ్గర దాచుకోవడం నేరం....
-వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్...


తరంగాలు/వర్ధన్నపేట:
ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు,ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేషన్‌లో అప్పగించాలని, అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం చేసినవారు అవుతారని వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన బత్తిని జీవన్ డిసెంబర్ 2వ తేదిన తన మొబైల్ రెడ్ మి కె 50ఐ వర్ధన్నపేట లో పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించారు. బుదవారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై ప్రవీణ్ కుమార్ బాదితునికి 28వేల విలువ చేసే ఫోన్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్



వివరాలను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు.దీని ద్వారా ఫోన్‌ను పొందే అవకాశం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ఇంటర్ పరీక్షల నిర్వహణ శైలిని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్ పరీక్షా కేంద్రాని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కనీస మౌళిక సదుపాయాల కల్పన, ప్రహారీ గోడ భద్రత అంశాలను ఆయన పరిశీలించారు. వైద్య శిబిరాన్ని పరిశీలించి, ఎండల దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రతా సిబ్బందిని ఆదేశించారు. ప్రహారి గోడ సరిగా లేనిచోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్, అధికారులు తదితరులు ఉన్నారు.



# కన్న బిడ్డల ఎదుటే మహిళపై కత్తితో దాడి

తరంగాలు కృష్ణాజిల్లా : వివాహితపై తన స్నేహితుడు దాడి చేసిన ఘటనల కలకలం రేపుతోంది. కన్న బిడ్డల ఎదుటే మహిళపై కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు ఒక యువకుడు. ఈ ఘటనను చూసిన చిన్నారులు ఒక్కసారిగా బెంబేలెత్తిపోయారు. బిగ్గరగా పెద్ద పెద్ద కేకలు పెట్టారు. కాస్త ఆలస్యంగా గుర్తించిన స్థానికలు.. చిన్నారులను బయటకు తీసుకువచ్చి పోలీసులకు సమాచారం అందించారు. స్పాట్‌కు చేరుకున్న పోలీసులు అపస్మారక స్థితిలోకి వెళ్లిన మహిళను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.కృష్ణాజిల్లా గుడివాడకు చెందిన దంపతులు మాధురి(37), పవన్ కుమార్ గుడివాడలో స్థిరపడ్డారు. వీరికి జోషిత్ సాయి (10), యువిక (5) అనే ఇద్దరు చిన్నారులు ఉన్నారు. గుడివాడలోని ఓ ప్రైవేటు పాఠశాలలో బాధితురాలు ఉపాధ్యాయురాలిగా పనిచేస్తోంది. నాని అనే యువకుడుతో పరిచయం ఏర్పడింది. అనంతరం ప్రేమిస్తున్నానంటూ యువకుడు ఆమె వెంటపడుతూ వేధిస్తున్నాడు. దీంతో భర్త, ఇతర బంధువులకు చెప్పి వారం రోజుల క్రితం బాధితురాలు గుడివాడ నుంచి విజయవాడకు బదిలీ చేయించుకుంది.విజయవాడ దుర్గాపురంలోని ప్రైవేటు పాఠశాలలో చేరింది. లక్ష్మీనగర్ లోని తల్లి కనకదుర్గ వద్ద ఉంటోంది. మాధురి తన ఇద్దరు పిల్లలతో కలిసి మంగళవారం పాఠశాలకు వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చింది. సాయంత్రం 5.30 గంటల సమయంలో ఇంట్లో నుంచి పిల్లలు కేకలు వేస్తుండడంతో చుట్టుపక్కల వారు విన్నారు. పిల్లలు చదవక పోవటంతో తల్లి దండిస్తుందనుకుని ఊరుకున్నారు. ఎంత సేపటికీ పిల్లలు



ఏడుపులు, కేకలు ఆపకపోవడంతో.. ఇంటి యజమానురాలు కంగారుపడి కిటికీలో నుంచి చూశారు. రక్తపు మడుగులో ఉన్న మాధురి, పక్కనే ఏడుస్తున్న పిల్లలను చూసి తలుపులు తీసేందుకు ప్రయత్నించారు. లోపల నుంచి గడియ పెట్టి ఉండడంతో.. పక్కింటికి వీరి సాయంతో తలుపును బలవంతంగా తెరిచి లోపలికి వెళ్లారు. ఇంట్లో ఉరేసుకున్న గుర్తు తెలియని ఓ యువకుడిని చూసి మరింత కంగారుపడ్డారు. భయపడిపోయిన పిల్లలను తీసుకుని బయటకు వచ్చారు. అనంతరం సత్యనారాయణపురం పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు తీవ్ర గాయాలతో పడి ఉన్న మాధురిని హుటాహుటిన పోలీసు జీపులోనే ఆసుపత్రికి తరలించారు. పిల్లల నుంచి వివరాలు సేకరించారు. అమ్మతో గొడవ పడి, కత్తితో నరికాడని చిన్నారులు వివరించారు. ఆ తర్వాత వైరుతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు యువకుడు. మాధురి చేతిపై పలు చోట్ల గాయాలున్నట్లు వైద్యులు వెల్లడించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పక్కా ప్లాన్ ప్రకారమే హత్యకు ప్లాన్క్ చేసినట్టుగా పోలీసులు భావిస్తున్నారు. గుడివాడలో ఉంటున్న నాని.. తనతో వివాహేతర సంబంధం పెట్టుకోవాలంటూ మాధురిని వేధించేవాడని బంధువులు చెబుతున్నారు. దీంతో భయపడిపోయిన ఆమె, విజయవాడకు వచ్చేసిందని అంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నాని.. మంగళవారం సాయంత్రం వీరింటికి వచ్చాడు. మాట్లాడదామని చెప్పి, లోపల గడియ వేశాడు. గొడవ పెట్టుకుని తనతో పాటు తెచ్చుకున్న కత్తితో విచక్షణారహితంగా దాడి చేశాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana **EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**